క్లుప్తంగా

రేపు వారసంత వేలం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతీ సోమవారం నిర్వహించే వారసంత నిర్వహణకు ఈనెల 25న వేలం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ ఈవో సంజీవ్‌రావ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో గిరిజనులు మాత్రమే పాల్గొనాలన్నారు. దినసరి మార్కెట్ నిర్వహణకు రూ. 30 వేలు, వారసంత నిర్వహణకు రూ. 50 వేలు, వ్యాపార సముదాయాల నిర్వహణకు రూ. లక్ష,20 వేలు డిపాజిట్ చేయాలన్నారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రారంభించారు. రూ.1.20 లక్షలతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను గ్రామస్తులతో కలిసి స్విచ్ ఆన్‌చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రేఖ, ఉప సర్పంచ్ అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాంసి: మండలంలోని పలు గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. తాంసి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేసే 33 కేవీ లైన్‌లో రాంపూర్ సమీపంలో సమస్య తలెత్తడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. మండలంలోని తాంసి, జామిడి, హస్నాపూర్, వడ్డాడి, కప్పర్ల, పాలోడి, గిరిగాం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల శిక్ష విధించడంతో మండల కాంగ్రెస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో జెడ్పీటీసీ చారులత రాథోడ్, లింగంపల్లి చంద్రయ్య, కోట్నాక్ తిరుపతి, కొమ్ము విజ్, పెందూర్ ప్రభాకర్, పుర్కబాపురావు, సీతారాం, సునీల్ జాదవ్, మల్లారెడ్డి, ప్రేం, కలీం, గంగారాం, మహేశ్ పాల్గొన్నారు.

రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేందర్

ఇచ్చోడ: రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ సీహెచ్ నాగేందర్ అన్నారు. ఇచ్చోడ పోలీసుస్టేషన్‌లో గురువారం మసీద్ కమిటీ సభ్యులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లవేళల ప్రజలకు పోలీసుల సహకారం ఉంటుందన్నారు. సమావేశంలో ఇచ్చోడ సీఐ నైలు, ఎస్సై, తదితరులు పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

ఆదిలాబాద్‌అర్బన్: ఆదిలాబాద్ రూరల్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు అడ్వకేట్ వెండి బద్రీశ్వర్‌రావు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ అధ్యాపకులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

నార్నూర్: పోషకాహారంతోనే గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంగా ఉంటారని ఇన్‌చార్జి సీడీపీవో ఉమాదేవి అన్నారు. ఈనెల 30 వరకు కొనసాగుతున్న పోషన్ అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో పరిధిలో కిచెన్‌గార్డెన్ ఏర్పాటు చేశారు. ఇందులో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీలకు అవార్డులు

- సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సన్మానం
- ప్రశంసాపత్రాలు అందజేత



జైనథ్: సర్పంచ్, కార్యదర్శిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

బజార్‌హత్నూర్: మండలంలోని బజార్‌హత్నూర్, గులాబ్‌తండా, చింతల్‌సాంగ్వి, దేగామ, వర్తమన్నూర్, డేడ్ర, జాతర్ల, భూతాయి(కె) గ్రామ పంచాయతీలు (దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ రాష్ట్రీయ సతత్ వికాస్ పురస్కార్) అవార్డు సాధించాయి. గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ అజాడే జయశ్రీ సర్పంచులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చౌహాన్ రాధ, ఎంపీవో మహేందర్‌రెడ్డి, సర్పంచులు కుర్మే నారమ్మ, పరచ లావణ్య, లక్ష్మణ్, మడవి ప్రకాష్, విద్యాసాగర్, మారుతి పాల్గొన్నారు.

తాంసి: గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని డీఎల్పీవో ధర్మారాణి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ పంచాయతీ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాంసి, కప్పర్ల, జామిడి, హస్నాపూర్, వడ్డాడి సర్పంచ్‌లకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీవో సుధీర్ రెడ్డి, సర్పంచ్‌లు సదానంద్, నర్సింగ్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరడిగొండ: అవార్డులు రావడం అభినందనీయమని జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేషనల్ పంచాయతీ అవార్డ్సు తొమ్మిది విభాగాల్లో 16 గ్రామ పంచాయతీలు ఎంపిక కావడం పట్ల సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచులకు ప్రశంసా పత్రాలు అందజేసి, సత్కరించారు. మండల కేంద్రంతో పాటు కుమారి, కుంటాల(బి), వడూర్, గుత్పాల, లఖంపూర్(జి), ఇస్పూర్, వాంకిడి, రోల్‌మామడ, దర్బతండా, యాపల్‌గూడ, బొందిడి, వెంకటాపూర్, బుద్దికొండ, వాగ్దారి, నారాయణపూర్ సర్పంచులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభన, మండల కోఆప్షన్ మెంబర్ సయ్యద్ లాలు, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: ఉత్తమ సేవలందించిన సర్పంచులకు ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ భరత్ అధ్యక్షతన గురువారం జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో పంచాయతీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. మండలంలోని 15 పంచాయతీలకు వివిధ రంగాల్లో అవార్డులు ప్రదానం చేశారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో లింగయ్య, కోఆప్షన్ సభ్యుడు శేక్ జమీర్, అంకతి సవితా రవీందర్, షగీర్‌ఖాన్, తిరుమల్ గౌడ్ పాల్గొన్నారు.



బేలలో..

బేల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం 14 గ్రామ పంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఎంపీపీ ఠాక్రే వనిత గంభీర్, ఎంపీడీవో నేరల్‌వార్ మహేందర్‌కుమార్‌లు సర్పంచ్‌లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో సుమీర్ హైమద్, సతీష్ పవార్, బండి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: మండల పరిధిలోని తొమ్మిది గ్రామ పంచాయతీలకు జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్, ఎంపీడీవో రమాకాంత్ అవార్డులు ప్రదానం చేశారు. మండల కేంద్రంలోని రైతువేదికలో సర్పంచ్‌లకు ప్రశంసా పత్రాలు అందించారు. ఎంపీవో దిలిప్, సర్పంచ్‌లు మహేందర్ యాదవ్, కిరణ్ కుమార్, రాజేశ్వర్, నర్సింహులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

జైనథ్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్‌లు పనిచేయాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఉత్తమ గ్రామ పంచాయతీ మండలస్థాయి అవార్డులకు ఎంపికైన సర్పంచ్‌లు, కార్యదర్శులను సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. బహదూర్‌పూర్, గిమ్మ, జైనథ్, కంఠ, కాన్పమేడిగూడ–సి, ఖాప్రి, మాండగాడ, నిరాల, పెండల్‌వాడ, సాంగ్వి(కె), సావాపూర్, సిర్సన్న పంచాయతీలు అవార్డులకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, వైస్ ఎంపీపీ సావాపూరే విజయ్‌కుమార్, తుమ్మల వెంకట్ రెడ్డి, ఎంపీడీవో గజానన్ రావ్, ఎంపీవో వెంకట్ రాజు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మండల ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జిల్లాస్థాయి, మండలస్థాయి అవార్డు గ్రహీతలకు సన్మానం చేసి, అవార్డులు అందజేశారు. ఏమాయికుంట సర్పంచ్ జాదవ్ లక్కన్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్‌లను సన్మానించారు. జెడ్పీటీసీ పుష్పలత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, ఎంపీవో సంతోశ్, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: జాతీయ పంచాయతీ అవార్డ్‌కు ఎంపికైనా గ్రామాల సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కనక మోతుబాయి సన్మానించారు. మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలు ఉండగా.. మండల స్థాయిలో 12 గ్రామ పంచాయతీలు, జిల్లాస్థాయిలో గంగాపూర్, మల్లెంగి, మహాగావ్ గ్రామ పంచాయతీలను ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీవో స్వప్నశీల, సిబ్బంది పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్: ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ జయశ్రీ



ఇంద్రవెల్లి: అవార్డు అందుకుంటున్న సర్పంచ్



నార్నూర్: సన్మానిస్తున్న ఎంపీపీ మోతుబాయి



నేరడిగొండ: ప్రశంసాపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

బోథ్: మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్రప్రసాద్ తెలిపారు. చికిత్స అనంతరం అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రసూతి నిపుణులు శైలజ, చైతన్య ఆధ్వర్యంలో ఆపరేషన్లు చేశారు.

రెండు రోజులపాటు శనగ కొనుగోళ్లు బంద్

బోథ్: బోథ్ మార్కెట్ యార్డు పరిధిలో బోథ్, నేరడిగొండ మండలాల్లో గురువారం నుంచి 26వరకు శనగ కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి నాగబూషణ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్‌లు తెలిపారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈనిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

టీవీ అందజేత

నేరడిగొండ: పాఠశాలకు టీవీ విరాళం ఇవ్వడం అభినందనీయమని ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంటే రవికుమార్ అన్నారు. తర్నం పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బబ్బిలి సుధాకర్ తనవంతు సాయంగా రూ.16వేల విలువ గల స్మార్ట్ టీవీని గురువారం సర్పంచ్ కుర్మే విశాల్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కామెరి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉపాధ్యాయురాలు చవాన్ బబిత, మాయ, ఎరకారి అడెల్లు, గంగాధర్, వెంకట రమణ పాల్గొన్నారు.

తేజాపూర్‌లో ఉగాది వేడుకలు



పంచాంగ శ్రవణం చేస్తున్న పంతులు

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్‌లో గురువారం శోభకృత్ (ఉగాది) పండుగను ఘనంగా జరుపుకున్నారు. పంతులు శ్రావణ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో రైతులకు ఏయే పంటలు పండుతాయో వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి అరగించారు. తేజాపూర్ బుధవారం రోజు వచ్చే పండుగలను నిర్వహించకపోవడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో గురువారం ఉగాది జరుపుకున్నారు.

భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎదులాపురం: యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, బుర్రి సట్వాజి, సిర్ర దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్: భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామ సంతోష్ రెడ్డి, శివయ్య, విజయ్ గన్నోజి, సంతోశ్, మోహన్ అగర్వాల్, సతీష్ రెడ్డి, సతీష్, కాంత, అనిత పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కై లాస్‌నగర్: భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గేడం కేశవ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం ప్రవీణ్, మహేశ్వరి, శిరీష, అఖిల్, నిఖిల్, దీపక్ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

చిరుధాన్యాల్లో పుష్కలంగా పోషకాలు

ఆదిలాబాద్‌అర్బన్: చిరు ధాన్యాల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని ఆదిలాబాద్ అర్బన్ సీడీపీవో వనజ అన్నారు. పోషణ పక్షోత్సవంలో భాగంగా గురువారం 'చిరు ధాన్యాలు'పై పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, జూనియర్ కళాశాల విద్యార్థినులకు డ్రాయింగ్ పోటీలు, డిబెట్ నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సుందరయ్య నగర్ 1 అంగన్‌వాడీ టీచర్ కె.రాధ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దీప్తి, సూపర్‌వైజర్ ఫర్హా, గౌతమి, కీర్తి, రాజమణి, అనురాధ, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఇచ్చోడ: చిరుధాన్యాల్లో పోషకాలు మెండుగా ఉంటాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం ఇచ్చోడ కేజీబీవీలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాల్లో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ మల్లిక మాట్లాడుతూ.. పాఠశాలలో ఇచ్చే స్నాక్స్‌ను విద్యార్థినులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, పోషణ అభయాన్ శివాజీ, అంగన్‌వాడీ టీచర్లు, కిషోర బాలికలు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక

తలమడుగు: మండలంలోని మైనార్టీ రుణాల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవడంతో గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బ్యాంకు అధికారుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహించారు. మండలంలోని మొత్తం 4 యూనిట్లు మంజూరు కాగా.. 94 మంది దరఖాస్తు చేసుకున్నారు. కుచులపూర్, దేవపూర్, తలమడుగు లబ్ధిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో దిలిప్ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

కై లాస్‌నగర్: పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికుల వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండంతో ఆర్థికంగా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఏడాదికి 15రోజులు, పండుగ రోజు కూడా సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. అనుమతి లేకుండానే నిర్మాణాలు



నేరడిగొండ: మండల కేంద్రంలో ఇళ్లు, వ్యాపార సముదాయాల కోసం నిర్మాణాలు చేపట్టాలంటే పంచాయతీ అనుమతి తీసుకోవాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. అయినా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

- సంబంధిత అధికారి: శోభన, ఎంపీవో, నేరడిగొండ, ఫోన్ 94915 58253

అన్నివర్గాలకు అండగా ప్రభుత్వం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని 23వ వార్డు పరిధిలో రూ.50లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి గురువారం భూమిపూజ చేశారు. 200మంది లబ్ధిదారులకు పెన్షన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్లు భూమన్న, నర్సింగ్, సతీశ్, రమేశ్, గణేశ్, శంకర్, సాయి పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తేనే గుర్తింపు

ఆదిలాబాద్‌రూరల్: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తేనే గుర్తింపు లభిస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మావల మండలంలోని మావల, వాఘాపూర్, బట్టిసావర్‌గాం గ్రామ పంచాయతీలు దీన్ దయాల్ ఉపాధ్యాయ ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యాయి. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు గురువారం మావల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మావల వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు రాగం గంగమ్మ, దొగ్గలి ప్రమీలా, మడావి మయూరి, పంచాయతీ కార్యదర్శులు నాగజ్యోతి, మహేందర్, చంద్రశేఖర్, ఎంపీడీవో అరుణ, ఎంపీవో లక్ష్మణ్ పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి ఎంపీపీఎస్ పాఠశాలలో రీడింగ్ కార్నర్ గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత, ఎంపీపీ గంద్రత్ రమేశ్, సర్పంచ్ భూమన్న, ఎంఈవో జయశీల, సెక్టోరియల్ అధికారి నర్సయ్య పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

ఆదిలాబాద్‌అర్బన్: పట్టణంలోని రెవెన్యూ గార్డెన్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే జోగు రామన్న గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేఖ విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, పట్టణాధ్యక్షుడు అజయ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లు, మహిళా బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్‌కుమార్, అధికార ప్రతినిధి నక్క రాందాస్ డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈనెల 30న దీక్ష, 31న చేపట్టే ధర్నా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను గురువారం అంబేద్కర్‌భవన్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వానికి దళితులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, మోతే సుధాకర్, ముక్కెర అశోక్, కాంపెల్లి అనిల్, చొప్పదండి భూమన్న, కళ్ళేపల్లి మల్లయ్య, నాందేవ్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

'వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం'

ఆదిలాబాద్: పాఠశాలల్లో కనీస వసతుల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలలు, తాగునీరు లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అల్లూరి నారాయణరెడ్డి, కాంత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిట్యాల సుహాసినిరెడ్డి